epaper.tcnewsdaily.com
www.tcnewsdaily.com

# తెలంగాణ చౌరస్తా

వాయిస్ ఆఫ్ డెమోక్రసీ

సంపుటి: 01
సంచిక:02

24 క్యారెట్లు 99,215.00 | కిలో వెండి 1,07,000.00

26.07.2025,
శనివారం, హైదరాబాద్

## ప్రధానిగా మోడీ @ 4,708 రోజులు



- ఇందిర రికార్డ్ బ్రేక్ చేసిన మోదీ
- 4,708 రోజులుగా నాన్ స్టాప్ పాలన
- సీఎంగా, పీఎంగా దీర్ఘకాలం కొనసాగిన ఖ్యాతి

2లో



# ఓబీసీలపై ఆర్ఎస్ఎస్ కుట్ర

అందుకే ఓబీసీలు చరిత్ర రాయలేదు

ఓబీసీలను రక్షించాల్సిన విధంగా కాపాడలేదు

వాళ్ళు అన్నిరంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారు

పకడ్బందీగా కులగణన చేపట్టాలి

భాగీదారీ న్యాయ సమ్మేళన్'లో రాహుల్ గాంధీ

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోదీని కొన్ని సార్లు కలిశానని, ఆయనలో అంతగా విషయం లేదని అంతా షోనేనని వ్యాఖ్యానించారు. ప్రధానిపై భారీగా హైప్ పెంచింది మీడియానేనని, ఆయనలో పెద్దగా విషయం లేదనే విషయం తనకు అప్పుడే అర్థమైందన్నారు. "ఇంతకుముందు ఎప్పుడు నేను ఆయనను కలవలేదు, కానీ ఈ మధ్యలో ఆయనను 2-3 సార్లు కలిశాను. అప్పుడే నాకు అర్థమైంది. ఆయనలో విషయం లేదు. అంతా షో మాత్రమే. మోదీకి చాలా మంది ప్రాముఖ్యం ఇస్తారు. కానీ ఆయన పెద్ద సమస్యే కాదు. మీడియా ఆయనకు ఎక్కువ ప్రచారం ఇచ్చి హైప్ తెచ్చింది." అని రాహుల్ అన్నారు.

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:** భారతదేశ ఉత్పాదకశక్తికి ప్రతీకలు ఓబీసీలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశంలో ఓబీసీల చరిత్ర ఎక్కడుందని, ఎవరు రాశారని ప్రశ్నించారు. ఓబీసీల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఓబీసీలు అన్నిరంగాల్లో వివక్ష

2లో

# బీసీలను కాంగ్రెస్ మభ్యపెడుతోంది

## బీసీని ప్రధానిని చేసిన ఘటన బీజేపీది

- కాంగ్రెస్‌ది పనికి రాని సర్వే
- బీసీల్లో ముస్లింలను కలపడం అన్యాయం
- బీసీలలో ముస్లింలను కలిపేలా కులగణన ఉండదు
- 75 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఏనాడు బీసీ జనగణన చేయలేదు
- కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి.

"తెలంగాణలో కాంగ్రెస్ పనికిరాని సర్వే చేసిందని ఆరోపించారు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి. 75 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఏనాడు బీసీ జనగణన చేయలేదు. బీసీలను కాంగ్రెస్ మభ్యపెడుతోంది అంటూ ఘాటు విమర్శలు చేశారు. బీసీని ప్రధానిని చేసిన ఘటన బీజేపీది అంటూ చెప్పుకొచ్చారు.



**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'దేశానికి అత్యధిక కాలం పని చేసిన రెండో ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. బీసీలను కాంగ్రెస్ మభ్య పెడుతోంది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం అమలు చేయడంలో ఫెయిల్ అయ్యింది. బీసీల్లో ముస్లింలను కలపడం వల్ల బీసీ వర్గాలకి అన్యాయం జరుగుతోంది. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీ సీట్లలో ముస్లింలకు పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నారు. కాంగ్రెస్ ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్లలో పది శాతం ముస్లింలకు ఇవ్వడం వల్ల నిజమైన బీసీలకు నష్టం జరుగుతుంది. 75 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఏనాడు బీసీ

2లో



## 2040 నాటికి శాటిలైట్స్ 3 రెట్లు పెంపు

- 2035నాటికి అంతరిక్ష కేంద్ర నిర్మాణం పూర్తి
- ఏడాది 12 రాకెట్ ప్రయోగాలకు ప్రణాళిక సిద్ధం
- ఇస్రో చీఫ్ వి.నారాయణన్

2లో

# మరో నాలుగు రోజుల వానాలే

- తెలంగాణ వ్యాప్తంగా వరుణుడు విజృంభణ
- శుక్ర, శనివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలుల
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది
- జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశాలు

"తెలంగాణ వ్యాప్తంగా వరుణుడు విజృంభిస్తున్నాడు. ఇప్పటికే ఆసిఫాబాద్ లో రికార్డు వర్షపాతం నమోదైంది. శుక్ర, శనివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షా లు కురుస్తాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షా లు పడనున్నట్లు ఎండీ తాజా అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది.

**తెలంగాణ చౌరస్తా ,స్టేట్ బ్యూరో:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్సహా రాష్ట్రవ్యాప్తంగా గురువారం మొత్తం ముసురు వాన కురుస్తూనే ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండ టంతో జన జీవనం ఎక్కడికక్కడ

2లో





## పీజీఈసెట్, లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్స్ విడుదల

- ఈ నెల 26వ తేదీన నోటిఫికేషన్ విడుదల
- ఆగస్టు 4వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు
- 16, 17వ తేదీల్లో వెబ్ ఆప్షన్లు
- ఆగస్టు 22వ తేదీన సీట్లు కేటాయింపు

2లో

## ఐపీఎస్ శ్రీలక్ష్మికి హైకోర్టులో షాక్

- నిర్దోషిగా ప్రకటించాలని దాఖలు చేసిన పిటీషన్ విచారణకు షాక్ ఇచ్చింది
- హైకోర్టు ధర్మాసనం శ్రీలక్ష్మి పిటిషన్ను కొట్టివేసింది
- గాలి జనార్దన్ రెడ్డికి మైనింగ్ ను అప్పగించటంలో శ్రీలక్ష్మి ముఖ్య పాత్ర
- కింది కోర్టులో విచారణను ఎదుర్కోవలసిందే అని పేర్కొంది

2లో



# కాంగ్రెస్ మ్యానిఫెస్టో అతిపెద్ద మోసం

- కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు
- తెలంగాణను రక్షించేది కేసీఆర్ ఒక్కరే
- రేవంత్ రెడ్డి అపరిచితుడిలో రాము, రెమో లాగా ప్రవర్తిస్తున్నారు
- లింగంపేటలో నిర్వహించిన ఆత్మగౌరవ గర్జన సభలో కేటీఆర్



**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:** బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో ముందు చూపుతో అంబేద్కర్ పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారమైందని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని

3లో

## బెట్టింగ్ లో ఎంసెట్ టాప్ ర్యాంకర్ బలి

- అప్పుల భారంతో ఆత్మహత్య
- మృతుడు తరుణ్ మహబూబాబాద్ జిల్లా గార్లమండలం సూర్యతండ
- కంప్యూటర్ సైన్స్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు

3లో

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి
# హైకోర్టులో షాక్

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:**

ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. హైకోర్టులో ఆమెకు నిరాశ ఎదురయింది. ఓబులాపురం మైనింగ్ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలని ఆమె దాఖలు చేసిన పిటీషన్ విచారణ ఆమెకు షాక్ ఇచ్చింది. తాజాగా నేడు ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం శ్రీలక్ష్మి పిటిషన్ను కొట్టివేసింది.ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిది కీలక పాత్ర... ఇప్పటికే ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం నిందితురాలిగా తేల్చింది. ఇక కోర్టు తీర్పు నేపథ్యంలో సిబీఐ ఆమెపైన విచారణ జరపనుంది. గాలి జనార్దన్ రెడ్డికి ఓబులాపురం మైనింగ్ ను అప్పగించటంలో శ్రీలక్ష్మి ముఖ్య పాత్ర పోషించారని ఆరోపణల నేపథ్యంలో ఆమె పైన కేసు నమోద యింది. సిబిఐ దీనిపై ప్రస్తుతం విచారణ జరుపనుంది. ఓబులాపురం మైనింగ్ కేసులో గత కొంతకాలంగా శ్రీ లక్ష్మి పోరాడుతూనే ఉంది. ఈ కేసులో శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్ను 2022 అక్టోబర్లో సిబిఐ కోర్టు కొట్టేసింది. సిబిఐ కోర్టు తన డిశ్చార్జి పిటిషన్ను కొట్టివే యడాన్ని సవాల్ చేస్తూ శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్ దాఖలు చేసింది. గతంలో దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయ స్థానం శ్రీలక్ష్మి పిటిషన్ను అనుమతించిం ది. కేసు నుండి తప్పిస్తూ తీర్పును కూడా వెలువరించింది.ఆ తర్వాత సిబిఐ శ్రీ లక్ష్మి కేసు విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం సిబిఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేసింది. మళ్లీ ఇరుపక్షాల వాదనలను పరిగణన లోకి తీసుకొని తాజాగా విచారణ జర పాలని ఈ పిటిషన్ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీనిని మూడు నెలల్లో తేల్చా లని ఆదేశించింది. ఇక సిబిఐ తరపు న్యా యవాది మళ్ళీ హైకోర్టులో తమ వాదన లను బలంగా వినిపించారు. 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బా ధ్యతలు స్వీకరించిన తర్వాత ఓబులాపు రం మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరపు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓబులాపురం మైనింగ్ లీజులు కట్టబెట్టడానికి శ్రీలక్ష్మి అన్ని రకాల అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిబిఐ తమ వాదనను విని పించింది. వాస్తవాలు బయటకు రానివ్వ ని శ్రీలక్ష్మి... ఈ కేసులో ఆరో నిందితురా లు శ్రీ లక్ష్మి వాస్తవాలను బయటకు రా నివ్వకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారని తెలంగాణ హైకోర్టుకు సిబిఐ నివేదించింది.

## ప్రధానిగా మోడీ
# @ 4,708 రోజులు

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:**


మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరిట ఉన్న రికార్డును ప్రధాని నరేంద్ర మోదీ అధిగమించారు దేశంలో వరుసగా ప్రధాని పదవి చేపట్టి ఎలాంటి విరామం లేకుండా సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న రెండో నేతగా ఆయన రికార్డు సృష్టించారు. 2014 మే 26వ తేదీన తొలిసారి ప్రధాని అయిన మోదీ, శు క్రవారంతో 4,708 రోజులు పూర్తి చే సుకున్నారు. దివంగత ఇందిరాగాంధీ 24.01.1966 నుంచి 24.3.1977 వరకు 4,077 రోజులు ప్రధానిగా ఉన్నారు. అయితే దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదట ఆ రికార్డు సాధించారు. వరసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు వి జయాన్ని అందించిన ఘనత నెహ్రూ, మోదీలకు దక్కుతుంది. ముఖ్యమం త్రిగా, ప్రధానమంత్రిగా దీర్ఘకాలం కొ నసాగిన ఖ్యాతి మోదీకే చెందుతుంది. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రి అయిన మోదీ, 2014లో ప్రధాని అయ్యేవరకు ఆ పదవిలో కొనసాగు తూ వచ్చారు. అప్పటినుంచి ప్రధా నిగా ఉన్నారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి, దీర్ఘకాలం ప్రధానిగా ఉన్న కాంగ్రెసేతర పార్టీ తొలి నేత కూడా మోదీయే నిలిచారు. కేంద్రంలో రెం డుసార్లు పూర్తి పదవీకాలాన్ని పూర్తిచే సుకున్న కాంగ్రెసేతర పార్టీ నేత కూడా మోదీనే. దేశంలో ముఖ్యమంత్రులు, ప్ర ధానమంత్రులందరిలో వరసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీపక్ష నేతగా ఎన్నికైన ఏకైక నేత నరేంద్ర మోదీగా రికార్డు సృ ష్టించారు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాలోని వా ద్‌నగర్‌లోమధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మోదీ, రాజనీతి శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే ఆర్‌ఎస్ఎస్లో చేరి వాద్ నగర్లో స్వయం సేవక్గా శాఖలకు వెళ్లేవారు . 1970లో అహ్మదాబాద్ చేరుకొని ఆర్‌ఎస్ఎస్లో చేరిన అతికొ ద్ది కాలంలోనే కీలకమైన బాధ్యతలు చేపట్టారు. 1975లో గుజరాత్ లోక్ సంఘర్ష్ సమితికి ఆర్‌ఎస్ఎస్ నేతృ త్వంలో నరేంద్ర మోదీ జనరల్ సెక్రట రీగా నియమితులయ్యారు. 1978లో సూరత్, వడోదరా ప్రాంతంలో ఆర్ఎ స్ఎస్ సంభాగ్ ప్రచారక్‌గా బాధ్యత లు అందుకున్నారు. 1985లో మోదీ ఆర్‌ఎస్ఎస్ ద్వారా బీజేపీతో జత కలిశారు. 1987లో అహ్మదాబాద్ ము నిసిపల్ ఎన్నికల్లో బీజేపీ ప్రచారకర్తగా వ్యవహరించారు. ఆ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. 1987లో గుజరాత్లో బీజేపీ ఆర్గనైజింగ్ సెక్రట రీ అయ్యారు. 1995 బీజేపీ నేషనల్ సెక్రటరీగా ఎన్నికై ఢిల్లీకి మకాం మార్చారు. ఆ తర్వాత హరియాణా, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల కాంపైన్‌లో ప్రధాన పాత్ర వహించారు. 1996లో బీజేపీ జనరల్ సెక్రటరీగా పదోన్న తి పొందారు. 2001లో గుజరాత్ ముఖ్యంత్రిగా ఉన్న కేశుభాయ్ పటేల్ ఆరోగ్యం క్షీణిస్తుండటంతో బీజేపీ హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. సీఎంగా కేశుభాయ్ పటేల్ను తప్పించి నరేంద్ర మోదీకి సీఎం బాధ్యతలు అప్పగించింది బీజేపీ అధినాయకత్వం. గుజరాత్ సీఎంగా 2001 అక్టోబరు 7న మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. సీఎంగా ప్రమాణస్వీ కారం చేసే సమయానికి మోదీ ఎమ్మె ల్యే కూడా కాదు. 2002 ఫిబ్రవరిలో గు జరాత్లోని రాజ్ కోట్ అసెంబ్లీ స్థానంలో జరిగిన ఉప ఎన్నికల్లో మోదీ పోటీ చేసి గెలుపొందారు. నరేంద్ర మోదీ ప్రత్యక్ష పోటీకి దిగడం అదే మొదటిసారి.

# ఓబీసీలపై ఆర్ఎస్ఎస్ కుట్ర

**తరువాయి భాగం**

ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'భాగీదారీ న్యాయ సమ్మేళన్'లో ఆయన పాల్గొని మాట్లాడారు."నేను 2004 నుంచి రాజకీయాల్లో ఉన్నాను. వెనక్కి తిరిగి చూసుకుంటే, నేను తప్పు చేశానని నాకు అర్థమవుతోంది. నేను ఓబీసీలను రక్షించాల్సిన విధంగా కాపాడలేదు. ఆ సమయంలో మీ సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయాను. ఓబీసీ చరిత్ర గురించి, మీ సమస్యల గురించి, ఇంకా కొంచెం ఎక్కువగా నాకు తెలిసి ఉంటే, నేను ఆ సమయంలోనే కులగ ణన నిర్వహించి ఉండేవాడిని. దీనికి నేను విచారిస్తున్నాను. ఇది నేను చేసిన తప్పు. ఇది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదు. నా తప్పు. నేను ఆ తప్పును సరిదిద్దుకో బోతున్నాను" రాహుల్ గాంధీకార్పొరే ట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నార ని, అదానీ ఓబీసీనా అని కేంద్రాన్ని నిల దీశారు. మీడియారంగంలో ఓబీసీలకు స్థానం ఎక్కడుందని విమర్శలు గుప్పిం చారు. దేశంలో ప్రతి ఒక్కరికీ కలలు సాకారం చేసుకొనే హక్కు ఉందని, రైతు కుమారుడు వ్యాపారవేత్త కావొచ్చని పే ర్కొన్నారు. అవకాశాలు అందిపుచ్చుకొ నే సామర్థ్యం అందరికీ రావాలన్నారు. తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే కొందరి సమస్యగా చెప్పుకొచ్చారు. దేశంలో దళితుల చరిత్రను అంబేడ్కర్ మాత్రమే అర్థం చేసుకున్నారని రాహుల్ వివరించారు.

సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలమని అభిప్రా యపడ్డారు. తెలంగాణలో తెలంగాణ లో పకడ్బందీగా కులగణన చేపట్టా రని, అభివృద్ధిలో విద్యదే కీలకపాత్ర అన్నారు. ఇంగ్లీషు నేర్చుకుంటే అవ కాశాలు రెట్టింపు అవుతాయన్నారు. కానీ బీజేపీ నేతలు మాత్రం ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రాంతీయ భాషలు ముఖ్యమే, అలాగే ఇంగ్లీషు కూడా కీలకమైన అని రాహుల్ అన్నారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేష



న్లు తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తు న్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివి స్తున్నారని బీజేపీ నేతలను ప్రశ్నించారు.

# 2040 నాటికి శాటిలైట్స్ 3 రెట్లు పెంపు

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:**

భూ కక్ష్యలో భారత్‌కు ఉన్న ఉపగ్రహాల సంఖ్యను 2040 నాటికి 3రెట్లు పెంచ నున్నట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. 'భారత అంతరిక్ష కార్యక్ర మం విజయాలు, సవాళ్లు, భవిష్యత్ దృక్పథం'పై హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్ర స్తుతం ఉన్న 55 శాటిలైట్ల సంఖ్యను మరో మూడేళ్లలో భారీగా పెంచను న్నట్లు చెప్పారు. భారతదేశం 2040 నాటికి స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయల విషయంలో ఏ ఇతర అభివృద్ధి చెందిన దేశానికి తీసిపోదని ఇస్రో ఛైర్మన్ అన్నారు. ఈ ఏడాది 12 రాకెట్ ప్రయోగాలకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. నాసాఇస్రో సం యుక్తంగా తయారు చేసిన సింథటిక్ ఎపర్చర్ రాడార్‌ను జులై 30న జీఎ స్ఎల్వీఎఫ్16 (GSLV F16) ద్వారా ప్రయోగించనున్నట్లు పేర్కొన్నారు.

భారత్ కోసం సొంత అంతరిక్ష కేంద్రం నిర్మించుకోవాలన్న లక్ష్యంతో ఇస్రో పనిచేస్తోందని నారాయణన్ తెలిపారు. 2035 నాటికి అంతరిక్ష కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేసి, 2028లో మొదటి మాడ్యూల్‌ను కక్ష్యలోకి ప్రవే శపెడతామని పేర్కొన్నారు. "ఇప్పుడు మేము మా సొంత అంతరిక్ష కేంద్రం నిర్మించడానికి కృషి చేస్తున్నాం. సొంతంగా చంద్రయాన్ ల్యాండింగ్ చేస్తాం. ప్రస్తుతం మన దగ్గరనున్న 55 ఉపగ్రహాలు దేశంలోని సామాన్య ప్రజల సేవ (సర్వీసు) కోసం నిర్దేశించి నవి. మరో మూడేళ్లలో వీటి సంఖ్యల ను దాదాపు మూడు రెట్లు పెంచాల్సి ఉంది. ఎందుకంటే వీటి అవసరం అంతగా ఉంది. శాటిలైట్స్కు డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది కనుక మేము కూడా ఆ దిశగా కృషి చేస్తున్నాం"అ న్నారు. అంతరిక్ష రంగంలో సంస్కర ణల విషయంపై కూడా ఇస్రో ఛైర్మన్ మాట్లాడారు. ఇస్రో గతంలో సర్వీస్ మోడల్ ఆధారంగా పని చేసేది. కానీ ఇప్పుడు వ్యాపార అవకాశాలను పొందే దిశగా పయనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇస్రో, JAXA కలిసి ఉపగ్రహాన్ని నిర్మిస్తున్నాం. అయితే ప్రయోగం మాత్రం జపాన్ చేస్తుంది. చంద్రయాన్3 ల్యాండర్ ద్రవ్యరాశి 1,600 కేజీలు మాత్రమే. అయితే చంద్రయాన్5 కోసం చేసేది 6,600 కేజీలు ఉంటుంది. ప్రస్తుతం దీని కోసమే మేము పనిచేస్తున్నాం. మరో రెండేళ్లలో మీరు గొప్ప వార్త వింటారు' అని ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. ఇస్రో మరో 3 నెలల్లో మన భారతీయ రాకెట్ల ను ఉపయోగించి అమెరికాకు చెందిన 6,500 కేజీల కమ్యునికేషన్ ఉపగ్రహా న్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనుందని నారా యణన్ తెలిపారు.



# ఫీజిక్స్ వాలా కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**సికింద్రాబాద్, తెలంగాణ చౌరస్తా :**

కార్పొరేట్ కళాశాలలు కొత్త రూపం ధరించాయని అకాడమీల పేరు ఒకటి కళాశాల పేరొకటి కొనసాగిస్తున్నాయ ని ఓయూ విద్యార్థి నేతలు అన్నారు. శుక్రవారం హబ్సిగూడాలో విద్య ఫీట్ జూనియర్ కళాశాలకు అనుమతి లేదని తక్షణమే చర్యలు చేపట్టలని కళాశాల ఎదుట ధర్నా చేశారు.

ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ కళాశాల పేరు మీద అలాగే కొనసా గుతున్నాయన్నారు. పుట్టగొడుగుల్లా ధనార్జనే ధ్యేయంగాఅనేక అనుమతి లేని అకాడమీ లు ఏర్పడ్డాయి ఇప్పటికే నారాయణ శ్రీచైతన్య లాంటి కార్పొరే ట్ కళాశాల ర్యాంకుల వేటలో ఒత్తిడి భరించలేక అనేక మంది విద్యార్థు లు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. అధికారులు తక్షనమే మొద్దు నిద్ర వదిలి చర్యలు తీసుకోవా లని, విద్యా మాఫియా కొనసాగిస్తున్న ఫిజిక్స్ వాలా , ఎక్సలెన్షియా, ఎలన్, శ్రీచైతన్య, నారాయణ ,రేజోనాన్స్ ఎస్ ఆర్ లాంటి విద్యాసంస్థలను రద్దు చేయాలని విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. భవిష్యత్ తో కార్పొరేట్ విద్యా మాఫియాకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుల కొమ్మురబో యిన. సైదులు, టిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ ,రాష్ట్ర కార్యదర్శి మధు,బీ సీ సంఘం రాష్ట్ర ఆద్యక్షుడు లింగన్న యాదవ్, లంబాడా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ చౌహన్, బీసీ జాక్ అధ్యక్షుడు రమేష్, నిరుద్యోగ జాక్ చైర్మన్ కాశీ, సంతోష్ ,అశోక్, ఆనంద్ , పాల్గొన్నారు

## బీసీలను కాంగ్రెస్
# మభ్యపెడుతోంది

**తరువాయి భాగం**

జనగణన చేయలేదు. కాంగ్రెస్ పనికిరా ని సర్వే చేసింది.బీసీలలో ముస్లింలను కలిపేలా కేంద్రం కుల గణన ఉండదు. బీసీలకు న్యాయం చేసేలా కుల గణన ఉంటుంది. కాంగ్రెస్ ఏనాడు బీసీ సీఎం, బీసీని ప్రధానిని చేయలేదు. బీసీని ప్రధా నిని చేసిన చరిత్ర బీజేపీది. మోదీ కన్వ ర్టెడ్ బీసీ ఎలా అవుతారు?. కాంగ్రెస్ హయంలోనే మండల కమిషన్ ద్వారా మోదీ కులాన్ని బీసీల్లో చేర్చాలి. బీసీల్లో చేర్చినపుడు కనీసం మోదీ ఎమ్మెల్యే కూడా కాదు. రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నాడు. స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత అనేక కులాలు బీసీల్లో కలిశాయి. లంబాడాలను కూడా కన్వర్టెడ్ ఎస్టీ తెలంగాణలో ఎన్నికలొ స్తే కాంగ్రెస్ ఓటమి ఖాయం. కాంగ్రెస్ పాలిత మూడు రాష్ట్రాల లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా వారి ఓటమి ఖాయం. రాహుల్ గాంధీది ఏ సామాజిక వర్గమో చెప్పాలి. ఎన్నికైన ప్రధాని మోదీపై అవాకులూ చెవాకులూ పేలడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. 42శాతం రి జర్వేషన్లు బీసీలకు మాత్రమే ఇవ్వాలి. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టేందుకు మాకు అభ్యంతరం లేదు కానీ చట్టానికి లోబడి ఉండాలి. మేము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు పూర్తిగా రద్దు చేస్తాం. మెట్రో విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తాను. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలోసీఎం రేవంత్ రెడ్డి పిల్లి మొగ్గలు వేస్తున్నారు' అంటూ ఘాటు వి మర్శలు చేశారు.

## పీజీఈసెట్, లాసెట్
# కౌన్సెలింగ్ షెడ్యూల్స్ విడుదల

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:**

వచ్చే 202526 విద్యా సంవత్సరానికి గానూ ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీతో పాటు లా కోర్సుల్లో ప్రవేశాలకు సంబం ధించిన నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. పీజీఈసెట్, లాసెట్‌కు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి శుక్రవారం నాడు విడుదల చేసింది ఈ రెండు సెట్లకు సంబంధిం చిన అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధిం చిన నోటిఫికేషన్లు విడుదల కానున్నా యి. లాసెట్ 2025కి సంబంధించి ఈ నెల 26వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 4వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఇవ్వనున్నారు. 16, 17వ తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇస్తారు. ఆగస్టు 22వ తేదీన సీట్లు కేటాయింపు జరుగుతుంది. అడ్మిషన్లు పొందిన విద్యా ర్థులు ఆగస్టు 22 నుంచి 25వ తేదీలోపు ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఇక పీజీఈసెట్ 2025 అడ్మి షన్లకు సంబంధించి ఈ నెల 26వ తేదీన టిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లకు అవకాశం ఇవ్వనున్నారు. 11, 12వ తేదీల్లో మొదటి విడతగా వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. ఆగస్టు 16వ తేదీన సీట్ల కేటాయింపు జరగనుంది. ఆగస్టు 18వ తేదీ నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది

# మరో నాలుగు రోజుల వానాలే

**తరువాయి భాగం**

స్తంభించిపోయింది. కాగా, పలు ప్రాం తాల్లో రికార్డు వర్షపాతం నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్జిల్లా కౌటాలలో 6.5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, సిర్పూర్ (టి) మండలం లోనవెల్లిలో 5.7 సెంటీమీటర్ల వర్షపా తం నమోదైంది. ములుగు, భద్రాద్రి జి ల్లాల్లో కిన్నెరసాని, ముర్రేడు, తాలిపేరు, జిల్లేరు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. అలాగే భూపాలపల్లి, ఖమ్మం జిల్లా ల్లోనూ పలు చోట్ల లోలెవల్వంతెనలు మునిగిపోయాయి. ఇక.. మున్నేరులో వరద ప్రవాహం కొనసాగగా, ఖమ్మం జిల్లా చిన్నమండవకు చెందిన పశువుల కాపరులు గురువారం మున్నేటి వరద ఒక్కసారిగా పెరగడంతో ఓ లంకలో చిక్కుకుపోయారు. వారిని ఖమ్మం ఎన్డీ ఆర్ఎఫ్బృందం, పోలీసులు పడవల సాయంతో కాపాడారు. ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు కామారెడ్డి, మెదక్, జనగామ, హనుమకొండ, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి, ములుగు, భూపాలప ల్లి,నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. శనివారం అన్ని జిల్లాలకు వర్షం హెచ్చరిక ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తు న్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం రే వంత్రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కాంగ్రెస్ మ్యానిఫెస్టో అతిపెద్ద మోసం



తరువాయి భాగం

లింగంపేటలో నిర్వహించిన ఆత్మ గౌరవ గర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్ఠించుకున్నామని. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26% శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి అపరిచితుడు సినిమాలో రాము, రెమో లాగా ప్రవర్తిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమే అని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.

**ప్రభుత్వాన్ని నడిపే వారికే.. ఆదాయం తెచ్చే దమ్ము ఉంటుంది**

కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటుంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు.

**తెలంగాణను బాగుచేసుకోవాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాల్సిందే**

గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటుకు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు



## ఈ నెల 28న సంగారెడ్డిలో వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సు

- భారిగా తరలి రావాలి.. విజవంతం చేయాలి

పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా: ఈ నెల 28వ తేదీన సంగారెడ్డిలో నిర్వహిస్తున్న వికలాంగుల మహాగర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షలు కొల్లాపూర్ ఆనంద్, టిఎండిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవి కుమార్, ఎంఎస్పీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ పీ.వెంకటేష్ మాదిగ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జరిగే సదస్సుకు వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపా అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వారు తెలిపారు. ఇస్నాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, నేత కానీ, హెచ్ఐవి బాధితులు, కిడ్నీ బాధితులు, జిల్లా సన్నాహక సదస్సుకు భారీగా తరలి రావాలని కోరారు. వికలాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతులకు, ఒంటరి మహిళలకు రూ. 4,000, కాండరాల క్షీణిత బాధితులకు 1,5000 రూపాలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కో ఇంచార్జి కొంగరి కృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బండా రాజు మాదిగ, మండల నాయకులు గంపలి సామెల్, బండ కృష్ణ మాదిగ, గంపలి ప్రశాంత్, బండ యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బెట్టింగ్ లో ఎంసెట్ టాప్ ర్యాంకర్ బలి

- అప్పుల భారంతో ఆత్మహత్య
- మృతుడు తరుణ్ణ హబూబాబాద్ జిల్లా గార్లమండలం సూర్యతండ
- కంప్యూటర్ సైన్స్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు

తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో: బెట్టింగ్ యాప్‌లకు యువత బలైపోతుంది. అప్పనంగా డబ్బు సంపాదించొచ్చనే యావలో ఉన్న సొమ్ములు పోగొట్టుకుంటున్నారు. అదీ చాలక అందిన కాడికి అప్పులు చేసి బెట్టింగ్ యాప్‌లలో పెట్టి దిక్కుతోచని స్థితికి చేరుతున్నారు. ఉన్న డబ్బులు పోయి చేసిన అప్పులు తీర్చలేక అటు కుటుంబానికి చెప్పుకోలేక, ఇటు వాటిని తీర్చే దారి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అయినవారికి తీరని శోకాన్ని మిగుల్చుతున్నారు. బెట్టింగ్ వ్యసనానికి ఇటీవల మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఇలాగే మృతి చెందాడు. పేరు తరుణ్. స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు పరిధి సూర్య తండా. తల్లిదండ్రులు మంజుల, అజ్మీర మీర్య. సోదరుడు ఉదయ్ కిరణ్. అజ్మీర మీర్యకు గుంట భూమి కూడా లేకపోవడంతో వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉదయ్ ఇంటర్‌తోనే చదువు ఆపేసి, ఓ దుకాణంలో పని చేస్తూ సోదరుడి చదువుకు చేదోడుగా నిలిచాడు. తరుణ్ ఎంసెట్ లో మంచి ర్యాంకు సాధించి, నర్సాపూర్ లోని ఓ కాలేజ్ లో కంప్యూటర్ సైన్స్‌లో సీటు పొందాడు. ప్రస్తుతం రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఈక్రమంలో బెట్టింగ్ వ్యసనం తరుణ్‌ని ఆవహించింది . ఉన్న డబ్బులతో గేమ్స్ ఆడటం మొదలు పెట్టాడు. అయితే ఇటీవల డబ్బులు అవసరమున్నాయని తండ్రిని అడగడంతో ఓ రూ.40వేలు అప్పు చేసి మరీ పంపించాడు. వాటిని బెట్టింగ్ యాప్‌లో పెట్టి నష్టపోయాడు. స్నేహితుల వద్ద రూ.30 వేల వరకు అప్పు చేశాడు. అవన్నీ పోవడంతో విషయం ఇంట్లో చెప్పలేక, అప్పు తీర్చలేక తరుణ్ మనస్తాపానికి గురయ్యాడు. ఏం చేయాలో పాలుపోక ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. 'కష్టపడి తరుణ్‌కి సెల్‌ఫోన్ కొనిచ్చామని అదే అతన్ని పాడు చేస్తుందనుకోలేదని తరుణ్ తండ్రి మీర్యా విలపించాడు. పిల్లలు అడ్డమైన బెట్టింగ్ జోలికి వెళ్లకుండా బుద్ధిగా చదువుకోవాలని తల్లిదండ్రులకు పుత్రశోకం మిగల్చొద్దని కోరాడు. చేతికి అందివచ్చిన కుమారుడు ఉద్యోగం చేస్తాడనుకుంటే చేజారిపోయాడే అంటూ ఆ తండ్రి చేసే రోదనలు అందర్నీ కంటతడి పెట్టించాయి.సెల్ఫోన్ మితంగా వాడితే మంచి సమాచారాన్ని రాబట్టవచ్చు. అమితంగా వాడితే ఇలా ప్రాణాల మీదకు వస్తుందని రోజు చూస్తున్న ఘటనలు రుజువు చేస్తూనే ఉన్నాయి. మంచి ర్యాంకులు సాధించి జీవితంలో ఉన్నతంగా నిలిచి తమతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తారనుకుంటే, ఇలా అర్థంతరంగా తనువు చాలించి శోకాన్ని మిగులుస్తున్నారు. బెట్టింగ్‌లకు దూరంగా ఉండండి. బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోండి.



### బీరంగూడలో వికసించిన బ్రహ్మ కమలం

**అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో బ్రహ్మ కమలం పుష్పం వికసించి స్థానికులను ఆకర్షించాయి. బీరంగూడ జవహర్ నగర్ కాలనీలో నివాసముండే రమాదేవి ఇంట్లో ఉన్న బ్రహ్మ కమలం చెట్టుకు గురువారం రాత్రి మూడు పువ్వులు వికసించాయి. శుక్రవారం ఉదయం స్థానికులు ఆ పుష్పాలను చూసేందుకు వచ్చారు. కుటుంబ సభ్యులు ఆ పుష్పాలకు పూజలు నిర్వహించారు. బ్రహ్మ కమలం పుష్పాలు అరుదుగా వికసిస్తాయని స్థానికులు తెలిపారు .** అమీన్ పూర్, తెలంగాణ చౌరస్తా



## నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ భరోసా

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత

పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా: నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, పాండు, కాశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## ఆల్విన్ కాలనీ నూతన కార్యవర్గానికి సన్మానించిన పృథ్వీరాజ్

పటాన్ చెరు,తెలంగాణ చౌరస్తా : పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో నూతనంగా ఎన్నికైన కాలనీ కార్యవర్గానికి ఎండీఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ సన్మానించారు.శుక్రవారం ఆల్విన్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి మందిరంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కాలనీ నూతన కార్యవర్గాన్ని అభినందించి శాలువాలతో సత్కరించారు. కార్యవర్గానికి దేవుడు అన్ని విధాలుగా బలం చేకూర్చాలని ఆయన కోరారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సెక్రెటరీ లక్ష్మారెడ్డి, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు హైమావతి, అనిత, సుందరి, సులోచన, పెంటయ్య, శంకరయ్య, నాగభూషణం లకు పృధ్వీరాజ్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర వ్యాప్త సభ్యత్వ నమోదు

- కార్యక్రమానికి విద్యార్థులలో అపూర్వ స్పందన

**హనుమకొండ,తెలంగాణ చౌరస్తా:** అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏ.ఐ .ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ హనుమకొండ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా హకీమ్ నవీద్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్స్ అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు.తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్సను విడుదల చేస్తూ ఖాళీగా ఉన్నటువంటి లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్య భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ కళాశాలలో నెలకొన్న మౌలిక వసతులను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, నగర నాయకులు సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు





## ఐలా పరిధిలో మెరుగైన మౌలిక వసతులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఐలా ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా:** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులతో కలిసి పటాన్ చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో ఈదురు గాలుల మూలంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం మూలంగా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని.. నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు పారిశ్రామిక వాడలో నూతన రహదారుల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో డిఈ భాస్కర్ రావు ను ఆదేశించారు. అతి త్వరలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పారిశ్రామిక వేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు, ఐలా ప్రతినిధులు రంజిత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు

## గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

- పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**భీమదేవరపల్లి, తెలంగాణ చౌరస్తా :** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో జరిగిన సిపిఐ మండల స్థాయి ముఖ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ, గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల భూసేకరణలో జాప్యం చోటుచేసిందని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూస్వాములకు న్యాయంగా నష్ట పరిహారం చెల్లించి, తక్షణమే సాగునీటి సరఫరా చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని కోరారు.

**బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి**


42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినందుకు అభినందనలుతెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తొందరగా 9వ షెడ్యూల్‌లో చేర్పు చేసి, తమిళనాడు మాదిరిగా తెలంగాణకూ అనుమతినివ్వాలని కోరారు.

**రాజీవ్ యువ వికాసం నిధులు విడుదల చేయాలి**

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసిన అర్హులైన పేదలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం తక్కువ బడ్జెట్ కేటాయించడం వల్ల గ్రామీణ పేదల జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడిందని విమర్శించారు. వ్యవసాయ సబ్సిడీలను తగ్గించడంతో రైతాంగం ఇబ్బందులు పడుతోందని తెలిపారు.

**భారత్ అభివృద్ధిలో నాల్గో స్థానంలో ఉండడాన్ని గొప్పగా చెప్పకోవడం విచారకరం**

దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిలో నాల్గో స్థానంలో ఉందని కేంద్రం చెప్పుకోవడం లెక్కల జిమ్మిక్కు మాత్రమేనని, వాస్తవంగా దేశంలో ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్, నాయకులు టేకుమట్ల కుమారస్వామి, శ్రీనివాస్, సుంచు కుమార్, తరిగొప్పల ఉమా ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ భాగీదారి న్యాయ సమ్మేళనం

- హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- పాల్గొన్న కాంగ్రెస్ ఓబిసి విభాగం నాయకులు

**సంగారెడ్డి,తెలంగాణ చౌరస్తా:** ఓబీసీల హక్కుల సాధన కోసం ఢిల్లీలో నిర్వహించిన భాగీదారి న్యాయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ (చిన్నా) ముదిరాజ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మవీన్ గౌడ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ గౌడ్ తదితరులు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం కోసం ఓబీసీల పాత్రను గుర్తించి, వారికి రాజకీయం, ప్రభుత్వ విధానాల్లో సమాన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు







## బీసీ గురుకులంలో విద్యార్థులను కొరికిన ఎలుకలు

**హుజూరాబాద్, తెలంగాణ చౌరస్తా:** హుజూరాబాద్ పట్టణంలోని గురుకులంలో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటన కలకలం రేపింది. హుజూరాబాద్ మున్సిపల్ పరిధి బోర్నపల్లి గ్రామ శివారులోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల (సైదాపూర్) లో 8వ తరగతి చదువుతున్న యశ్వంత్, సాయి చరణ్, కౌశిక్, అక్షిత్, శృజన్, 9వ తరగతికి చెందిన రక్షిత్ లను ఎలుకలు కొరికాయి. బుధవారం రాత్రి విద్యార్థులు నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు కొరికాయి. దీంతో విద్యార్థులు గురువారం ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లగా, విద్యార్థులకు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వ్యాక్సిన్ వేయించారు. పాఠశాల చుట్టూ రైస్ మిల్లులు ఉండటం, పాఠశాలకు అనుకునే చెట్ల పొదలు ఉండటంతో విపరీతమైన దోమలతో పాటు,ఎలుకలు తిరుగుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. ఈ విషయమై ప్రిన్సిపల్ రాణిని వివరణ కోరగా విద్యార్థులకు ప్రమాదం ఏమి లేదని,ఆరుగురికి కరిచినట్లు తెలిసిందని,మరో ఇద్దరికి కరిచినట్లు అనుమానం ఉందని తెలిపారు.అందరికీ వ్యాక్సిన్ వేయించినట్లు ఆమె తెలిపారు. పాఠశాల చుట్టూ రైస్ మిల్లులు,ముళ్ల తుప్పలు, చెత్తా చెదారం ఉండడంతో ఎలుకలు అధికంగా వస్తున్నాయని,విద్యార్థులను కరిచిన తర్వాత ఎలుకల బోన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఉత్తమ పత్తి యాజమాన్యంపై శనిగరంలో రైతులకు అవగాహన

**కమలాపూర్ ,తెలంగాణ చౌరస్తా :** శనిగరంగ్రామ రైతువేదికలో బీసీఐ (బెటర్ కాటన్ ఇనిషియేటివ్), నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించబడింది. బీసీఐ ప్రాజెక్ట్ మేనేజర్ కలాలి మహేందర్, మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ, పంట వైవిధ్యం, మైక్రో ఇరిగేషన్, జీవ ఎరువుల వినియోగం, మరియు పురుగుమందుల సురక్షిత వాడకం వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. రసాయన ఎరువుల అధిక వినియోగం ఆర్థిక భారం పెడుతోందని, పురుగు మందుల విషపూరిత ప్రభావాలను నివారించేందుకు సేంద్రియ పద్ధతులు, కషాయాల వాడకం కీలకమని వివరించారు. 40 మంది రైతులకు కషాయాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శనిగరం, గునిపర్తి, లక్ష్మీపూర్, గోపాలపూర్ గ్రామాల నుంచి 100మంది రైతులు, బీసీఐ ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ మోహన్, రాజేందర్, రమేష్, వెంకటేష్, మౌనిక, లత పాల్గొన్నారు




## బిఆర్ఎస్ వి విద్యార్థి సదస్సును విజయవంతం చేయండి

- – కె.యూ బిఆర్ఎస్ వి ఇంచార్జీ డా. జట్టీ రాజేందర్

**కె.యూ క్యాంపస్, తెలంగాణా చౌరస్తా :** బిఆర్ఎస్ వి రాష్ట్ర సదస్సు కరపత్రాలను కేయూ మొదటి గేటు వద్ద బిఆర్ఎస్ వి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి సదస్సును విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర,యూనివర్సిటీ ఇంచార్జీ జెట్టి రాజేందర్ పిలుపునిచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గడిచిన రెండేళ్ళ కాంగ్రెస్ పాలనలో విద్యారంగం కుంటుపడిందని,విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారు అన్నారు.విద్యార్థి సదస్సులో విద్యారంగ సమస్యలను చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు డా. పాలమకుల కొమురయ్య కలకోట్ల సుమన్,కో ఆర్డినేటర్లు అరూరి రంజిత్,లంక రాజగోపాల్, యూనివర్సిటీ నాయకులు కందికొండ తిరుపతి,కొనుకటి ప్రశాంత్,పస్తం అనిల్,సునీల్,విజయ్,రమేష్,అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు

# "బెల్ట్" లు బేజారు "వైన్స్" లు హుషారు

- బెల్టుల ద్వారా సిండికేట్ కు రోజుకు సుమారు రెండు లక్షల పైగా అమ్మకాలు
- బీర్లపై 30 రూ.లు, క్వార్టర్లపై 20 రూ.లు సిండికేట్ వసూలు.
- కౌంటర్లో కింగ్ ఫిషర్ ఉండదు – బెల్ట్ లో అవైలబుల్
- బెల్టులో 20 రూ.లు ఎక్కువకు అమ్మకాలు
- బెల్టు ఓనర్లు బేజార్



**భీమదేవరపల్లి,తెలంగాణ చౌరస్తా :** మద్య వినియోగదారులకు సరైన రేటుకు మద్యం అందక, బెల్ట్ షాపులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా వైన్ షాపుల కౌంటర్ల వద్ద మద్యం లభ్యత తగ్గిపోవడంతో, అదే మద్యం బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు విక్రయించబడుతోంది. ప్రభుత్వ సిండికేట్ విధానం ఫలితంగా రోజుకు కనీసం రూ. 2 లక్షల వరకు బెల్ట్ షాపుల ద్వారా అమ్మకాలు జరుగుతున్నట్లు అంచనా. మద్యం బాటిళ్లపై వైన్స్ కౌంటర్ ధరలకు అదనంగా బెల్టు ఓనర్ల దగ్గర వసూలు జరుగుతోంది. బీరు బాటిల్ పై రూ. 30 వరకు, క్వార్టర్ బాటిల్ పై రూ. 20 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్టు బెల్టు యజమానులు, వినియోగదారులు మండిపడుతున్నారు. పలు ప్రభుత్వ అనుమతులతో నడిచే వైన్ షాపుల వద్ద అత్యధికంగా డిమాండ్ ఉండే కింగ్ ఫిషర్ లాంటి బ్రాండ్లు అందుబాటులో ఉండవు. కానీ అదే బ్రాండ్‌లు బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు లభ్యమవుతున్నాయి. ఇది సిండికేట్ మరియు బెల్ట్ షాపుల మధ్య అల్లుకున్న వ్యాపార ఒప్పందాన్ని సూచిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అధికారుల చర్యలు అవసరం**

**ఈ పరిస్థితుల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోకపోతే, వైన్స్ షాపుల దుర్వినియోగం కొనసాగుతుందని, తద్వారా బెల్ట్ షాపులు ప్రజలకు అధిక ధరలకు అమ్మాల్సిన పరిస్థితి కొనసాగుతుందని, అంతిమంగా మద్యం వినియోగదారులే నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**

**బెల్ట్ షాపుల యజమానులు బేజారు**

సిండికేట్ నిబంధనలు కఠినంగా మారుతున్నాయని, తాము చెప్పినట్లే వినాలని, సిండికేట్ సూచించిన ధరలు కచ్చితంగా ఇవ్వాలని వారు చెబుతున్నారు. తప్పనిసరి పరిస్థితులలో తాము కొంత అధిక మొత్తానికి అమ్మాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు క్వార్టర్లు మాత్రమే ఇస్తారని, హాఫ్, ఫుల్ బాటిల్స్ ఇవ్వరని చెబుతున్నారు. అయితే వాస్తవానికి బెల్టుల ద్వారా నెలలో లక్షల రూపాయల లాభాలు నమోదవుతున్నాయని సమాచారం.

**సిండికేట్ వ్యవస్థను అరికట్టాలి**

వినియోగదారులపై భారం పడకుండా, మద్యం సరఫరా సరైన రీతిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఉద్యమ నేత

- జెడ్ పిటిసి బరిలో నిలుస్తున్న గూడూరు సతీష్ కుమార్



**హనుమకొండ,తెలంగాణ చౌరస్తా :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన గూడూరు సతీష్ కుమార్ రాబోయే జెడ్ పిటిసి ఎన్నికల్లో జనరల్ కోట, బీసీ రిజర్వేషన్ అయితే అధికార కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఊరుగొండ గ్రామానికి చెందిన గూడూరు సతీష్ కుమార్ తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఉద్యమ సమయంలో తనదైన ముద్ర వేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రైవేటు లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూనే పలు వేదికల్లో సమస్యల పై గళం వినిపిస్తూనే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకునిగాకొనసాగుతున్నారు.ఇదిలా ఉండగా గూడూరు సతీష్ కుమార్ ఫౌండేషన్ (జిఎస్ఎఫ్ ) ద్వారా అనేక సేవ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.రాబోయే రోజుల్లో ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు.పరకాల ఎమ్మెల్యే, వరంగల్ ఎంపీకి అత్యంత సన్నిహితుడైన సతీష్ కుమార్ బరిలో నిలిస్తే గెలుపు ఖాయమని మండల ప్రజలు భావిస్తున్నారు

# అనుమతులు లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

– యుఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అల్లెపు అభిలాష్



**కరీంనగర్,తెలంగాణ చౌరస్తా:** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్మిషన్ లేకుండా నడుపుతున్న జూనియర్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిఐఈఓ సూపరింటెంట్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘ జిల్లా సహాయ కార్యదర్శి అభిలాష్ మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా పర్మిషన్ లేకుండా నడుస్తున్న కళాశాలలను గుర్తింపు రద్దు చేయాలని కోరారు.అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు

# మీ సేవ కేంద్ర్రాలలో నూతన సేవలు

**నారాయణపేట, తెలంగాణ చౌరస్తా:** మీ సేవలో నూతన సర్వీస్ మీద నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని మీ సేవ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమము నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సర్వీసెస్ తో పాటు నూతనంగా కమ్యూనిటీ రీ ఇష్యూ సర్టిఫికేట్ * ద్వారా ప్రజలు ప్రతి సంవత్సరం మళ్ళీ మళ్ళీ కాస్ట్ తీసుకోవలసిన అవసరం వస్తే, నూతన విధానము ప్రవేశ పెట్టటం జరిగింది.దీనిపై జిల్లాలోని అన్ని మీ సేవ కేంద్రాల ఆపరేటర్ కి అవగాహన కల్పించటం జరిగింది. మ్యారేజ్ సర్టిఫికేట్ తదితర సర్వీస్ ల గురించి శిక్షణ ఇచ్చారు.అలాగే శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీవారు మీ సేవ ఆపరేటర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ గురించి వివరించడం జరిగింది. మీ సేవ ఆపరేటర్లు శ్రీరామ్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రజలకు వచ్చే పాలసీలు వివరించాలని శ్రీరామ్ కంపెనీ ఇన్సూరెన్స్ హైదరాబాద్ నుండి వచ్చిన శ్రీహరి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, మీ సేవ సూపరిండెంట్ దయాకర్ రెడ్డి జిల్లా ఆపరేటర్స్,తదితరులు పాల్గొన్నారు



# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహార చెక్కుల అందజేత

**నారాయణపేట, తెలంగాణ చౌరస్తా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని రైతులకు సాగు నీరందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జీ కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన 36 మంది రైతులకు నష్ట పరిహారం చెక్కులను స్థానిక ఆర్డీఓ రామచంద్రనాయక్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఇంత తక్కువ సమయంలో నష్టపరిహారం అందించలేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం రైతులకు ఇస్తున్న పరిహారాన్ని ఇంకా కొంత పెంచి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవిస్తానని,సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం పెంచేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు



# పేదవాడి గుర్తింపు 10 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు

- నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఉప శాసన సభాపతి.

**నరసింహులపేట, తెలంగాణ చౌరస్తా:** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో నూతన ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామ్ చంద్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలుస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది,అని తెలిపారు.అయితే గతంలో బీఆర్ యస్ పార్టీ పాలనలో పేదల పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని,10 సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. పేదలు ఎన్నిసార్లు మొర పెట్టినా ప్రభుత్వం స్పందించలేదు. కానీ ఇప్పుడున్న ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలను గమనించి, వారికి సహాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది, అని పేర్కొన్నారు.పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతుల్లోకి వెళ్ళే పరిస్థితిని తలచుకుంటే, నేడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారుని చేరేలా చూస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆహార భద్రతతో పాటు, సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక, వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఎస్సై సురేష్, విద్యుత్ ఏఈ పాండు నాయక్, బస్ డిపో మేనేజర్ వివిధ మండల జిల్లా స్థాయి శాఖ అధికారులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జనకుల రమేష్, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్
- 90 రోజుల మధ్యవర్తిత్వ ప్రచారం)ద్వారా కేసుల పరిష్కరణ
- ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు

**నారాయణపేట ,తెలంగాణ చౌరస్తా:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ,హైదరాబాద్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్పెయిల్ "దేశం కోసం" 90 రోజుల మధ్యవర్తిత్వ ప్రచారం జరుగుతుంది. వివాహ వివాదాల ప్రమాద దావా ,గృహ హింస ,చెక్కు బౌన్స్ ,వాణిజ్య వివాదాల ,సర్వీస్ విషయాల ,క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు,వినియోగదారుల వివాదాల కేసులు,రుణ రికవరీ కేసులు,విభజన కేసులు,తొలగింపు కేసులు,భూసేకరణ కేసులు,ఇతర తగిన సివిల్ కేసులు పరిష్కరించుకోవడానికి ఒక అద్భుతమైన అవకాశం ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు.తదుపరి నారాయణపేట జిల్లాలోని అన్ని కోర్టులలో మధ్యవర్తిత్వం ఒక స్నేహపూర్వక మార్గం ద్వారా పరిష్కారానికి మొత్తం 2178 కేసులను గుర్తించి దృష్టిలో పెట్టుకొని, కేసులను ఈ లోక్ అదాలత్ లో త్వరగా డిస్పోసల్ చేయాలని న్యాయమూర్తులకు ఆదేశించారు. తదుపరి కోర్టు కేసుల్లో మీడియేషన్‌పై న్యాయమూర్తులకు మరియు న్యాయవాదులకు/మధ్యవర్తి శిక్షణ ఇచ్చారు. మధ్యవర్తిత్వం అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార పద్ధతుల్లో ఒకటి.సెక్షన్ 89 సివిల్ ప్రొసీజర్ కోడ్ నిబంధనల ప్రకారం,పార్టీలు మధ్యవర్తుల సహాయంతో రాజీకి వచ్చే వారి కేసులను పరిష్కరించుకోవచ్చు అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. మీడియేషన్ ద్వారా సమయం,ఖర్చు తగ్గి త్వరితంగా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కుటుంబ వివాదాలు,ఆస్తి తగాదాలు,వ్యాపార సమస్యలు వంటి అనేక రకాల కేసులలో మధ్యవర్తిత్వం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందవచ్చని ప్రజలకు అవగాహన కల్పించడానికి లాయర్లు వినూత్నమైన ప్రయోగాలు చేస్తున్నారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన లాయర్లు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల అనుగుణంగా కోర్టు కేసుల్లో మీడియేషన్ పై ప్రజలకు,కక్షిదారులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు,సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మరియు బి.సాయి మనోజ్ జూనియర్ సివిల్ జడ్జి,సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




# పోలీస్ స్టేషన్ లో సీమంతం

**మక్తల్, తెలంగాణ చౌరస్తా:** పోలీస్ స్టేషన్ అంటే కటినత్వానికి మారుపేరు అనే అభిప్రాయం మారుతుంది. మక్తల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటన ఆప్యాయతను గుర్తు చేసింది.గర్భవతి అయిన మహిళా కానిస్టేబుల్ చైతన్య విధులు నిర్వహిస్తుంది. స్టేషన్ లోనే చైతన్యకు ఘనంగా సీమంతం జరిపించారు. వివరాల్లోకి వెళ్తే మక్తల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న చైతన్య ఏడు నెలల గర్భవతి, మెటర్నిటీ సెలవులు తీసుకొని వెళ్తున్న క్రమంలో శుక్రవారం సి.ఐ రాంలాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, మహిళా ఎస్సై రేవతి, స్టేషన్ సిబ్బంది కలిసి ఆమెకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు

# ఒక్కో మూవీకి రూ.కోటి పెంచేస్తుందా?

అలనాటి అందాల తార శ్రీదేవి వారసురాలిగా జాన్వీ కపూర్ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అమ్మడు.. వరుస ప్రాజెక్టుల్లో నటిస్తోంది. అటు బాలీవుడ్ లో.. ఇటు టాలీవుడ్ లో పలు సినిమాల్లో యాక్ట్ చేస్తూ బిజీబిజీగా గడుపుతోంది ముద్దుగుమ్మ.టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ దేవర మూవీతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన జాన్వీ కపూర్.. ఆ సినిమాలో ఎంతో అందంగా కనిపించి మెప్పించిందనే చెప్పాలి. ఆ మూవీ సీక్వెల్ లో కూడా నటించనుంది. ఆమె రోల్ కు మంచి ప్రాధాన్యం ఉన్నట్లు ఇప్పటికే అందరికీ క్లారిటీ వచ్చేసింది. ప్రస్తుతం మరో స్టార్ హీరో రామ్ చరణ్ పెద్ది సినిమాలో యాక్ట్ చేస్తోంది జాన్వీ. స్పోర్ట్స్ కమ్ రూరల్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ.. వచ్చే ఏడాది మార్చిలో రిలీజ్ కానుంది. అందుకు అనుగుణంగా చిత్రీకరణను పూర్తి చేస్తున్నారు మేకర్స్. ఇప్పుడు రీసెంట్ గా జాన్వీ సెట్స్ లోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే తన టాలీవుడ్ డెబ్యూ దేవరకు రూ.5 కోట్లు రెమ్యునరేషన్ అందుకున్న జాన్వీ.. ఇప్పుడు పెద్ది మూవీకి గాను రూ.6 కోట్లు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తెలుగులో రెండో చిత్రానికే కోటి రూపాయలను అమ్మడు పెంచేసిందని సమాచారం. అదే సమయంలో అల్లు అర్జున్- అట్లీ సినిమాలోని ఓ రోల్ కోసం మేకర్స్ ఇటీవల జాన్వీ కపూర్ ను సంప్రదించారట. దీంతో ఆ సినిమాకు మరో కోటి పెంచేసి మొత్తంగా రూ. 7 కోట్లు పారితోషికం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. రెమ్యునరేషన్ తగ్గించమని జాన్వీతో మేకర్స్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కానీ ఆమె మాత్రం వెనక్కి తగ్గడం లేదని టాక్ వినిపిస్తోంది. అలా పారితోషికం విషయంలో యంగ్ బ్యూటీ శ్రీలీలను జాన్వీ కపూర్ ఫాలో అవుతున్నట్లు ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే జాన్వీ కపూర్ ను సినిమాలోకి తీసుకుంటే.. నార్త్ లో కూడా యూజ్ అవుతుందని భావించే మేకర్స్ ఆమెను సంప్రదిస్తున్నారని అర్థమవుతుంది. కానీ ఆమె మాత్రం రెమ్యునరేషన్ పెంచుకుంటూపోతోందని వినికిడి.





# వార్-2.. అంతకుమించి ...

టాలీవుడ్ సూపర్ స్టార్లలో ఒకడైన జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్లోకి అరంగేట్రం చేస్తున్న సినిమా.. వార్-2. తన తరం స్టార్ హీరోల్లో ఇలాంటి భారీ చిత్రంతో హిందీలోకి డెబ్యూ చేస్తున్నది తారక్ మాత్రమే. యశ్ రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ సినిమాలకు దేశవ్యాప్తంగా భారీగానే అభిమానులున్నారు. అందులోనూ 'వార్' లాంటి బ్లాక్ బస్టర్ మూవీకి సీక్వెల్‌గా తెరకెక్కిన చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వాలనుకోవడం తెలివైన నిర్ణయమే.తే 'వార్-2'కు బాక్సాఫీస్ దగ్గర అంతా సాఫీగా సాగిపోతుందా అంటే.. ఔనని చెప్పలేని పరిస్థితి. 'కూలీ' లాంటి బంపర్ హైప్ తెచ్చుకున్న సినిమాతో ఇది పోటీ పడుతోంది. సౌత్ ఇండియాలో 'కూలీ'ని ఎదుర్కోవడం అంత తేలిక కాదు. ఆమిర్ ఖాన్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో 'కూలీ'ని ఉత్తరాదిన కూడా తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. అన్నింటికీ మించి 'వార్-2' మీద 'కూలీ' ప్రస్తుతానికి పైచేయి సాధిస్తున్న విషయం.. క్యూరియాసిటీ. 'కూలీ' సినిమా కథేంటి.. అందులో రజినీ సహా ప్రధాన పాత్రధారుల క్యారెక్టర్లు ఎలా ఉంటాయి.. అనే విషయాలపై ప్రేక్షకులు ఎంతో ఉత్కంఠతో ఉన్నారు. ఇప్పటిదాకా రిలీజ్ చేసిన ఏ ప్రోమోలోనూ కథేంటన్నది రివీల్ చేయలేదు. నాగార్జున తొలిసారి విలన్ పాత్ర చేస్తుండడం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్ ఏం క్యారెక్టర్లు చేస్తున్నారన్న దానిపై క్యూరియాసిటీ నెలకొంది. ఇది సినిమాకు హైప్ పెంచుతోంది. పాటలు కూాడా సినిమాకు హైప్‌ను పెంచుతున్నాయి. కానీ 'వార్-2' విషయంలో ఇలాంటి హైప్, క్యూరియాసిటీ లేదన్నది వాస్తవం. 'వార్'ను చూసిన వాళ్లందరికీ 'వార్-2' కథేంటో స్పష్టంగా అర్థమైపోతోంది. అసలు యశ్ రాజ్ ఫిలిమ్స్ వాళ్లు స్పై యూనివర్స్ సినిమాలంటేనే ఒక ఫార్మాట్లో సాగిపోతాయనే అంచనా ఉంది. ఏజెంట్‌గా సిన్సియర్‌గా పని చేసిన వ్యక్తి తనకు జరిగిన అన్యాయానికి హర్టయి దేశద్రోహిగా మారడం.. అతణ్ని పట్టుకోవడానికి మరో సిన్సియర్ ఏజెంట్ బరిలోకి దిగడం.. వీళ్లిద్దరి మధ్య పోరు.. ఈ లైన్లో నడిచే కథలే ఎక్కువ. 'వార్-2' ప్రోమోలు చూస్తే ఈ సినిమా కూడా అలాంటిదే అనిపిస్తోంది. ట్రైలర్ వరకు అంతకుమించి ఏమీ అనిపించలేదు. భారీ యాక్షన్ విందు మాత్రం ఖాయం అనిపిస్తోంది. కానీ ఇలాంటి స్టోరీ లైన్‌తో ఎంత యాక్షన్ నింపినా ప్రేక్షకులు సంతృప్తి చెందరు. ట్రైలర్లో చూసిన దానికి మించి సినిమాలో ఏదో మ్యాజిక్ ఉంటేనే.. కథ పరంగా ఆశ్చర్యపరిస్తేనే ఆడియన్స్ థ్రిల్ అవుతారు. మరి అయాన్ ముఖర్జీ ఆగస్టు 14న ఎంతమేర ప్రేక్షకులను సర్ప్రైజ్ చేస్తాడో చూడాలి.



# హీటెక్కించే లుక్స్ తో

గ్లామర్ ప్రపంచంలో తనదైన స్థానం ఏర్పర్చుకుంటున్న నటి ఐశ్వర్య మీనన్ మళ్లీ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. తాజాగా ఆమె నీయాన్ పింక్ లెహంగాలో చేసిన ఫోటోషూట్ నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. బ్రైట్ కలర్ లెహంగా, ఫ్లోరల్ వర్క్‌తో ఉన్న బ్లౌజ్, జ్వెలరీ... అన్నీ కలిసినప్పుడు ఐశ్వర్య అందం మరింత మెరిసిపోయింది. తన నడుము, గ్లామర్ యాంగిల్స్‌ను బోల్డ్‌గా ఎలివేట్ చేసిన ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐశ్వర్య ఫ్యాషన్ సెలెక్షన్ ఈసారి మరింత స్టైలిష్‌గా నిలిచింది. లైటింగ్, పొజింగ్, మేకప్ అన్నీ కలిసే ఆమె లుక్‌కు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. కుర్చీలో నిదానంగా కూర్చున్న స్టిల్స్‌లో ఆమె క్యూట్ హావభావాలతో ఆకట్టుకోగా, బయట తీసిన ఫోటోలలో ఆమె కొంటె లుక్స్ తో మరింత అందంగా కనిపించింది. తన ఫోటోషూట్స్‌తో పాటు సినిమాల్లోనూ మంచి గుర్తింపు సంపాదించుకున్న ఐశ్వర్య, కెరీర్ విషయంలో అడుగడుగునా మెరుగైపోతుంది. తమిళంలో 'హిప్పీ', 'తామిళ్ పైలట్', మలయాళంలో 'మన్‌త్రీ', 'బజూక' వంటి చిత్రాలతో పాపులర్ అయ్యింది. తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'స్పై' మూవీ ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై మిశ్రమ స్పందన పొందినప్పటికీ, ఐశ్వర్యకి నటిగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ప్రస్తుతం ఆమెకు తెలుగు, తమిళ భాషల్లో మంచి ఆఫర్స్ వస్తున్నాయి. బోల్డ్ లుక్స్, గ్లామర్ ప్రెజెంట్ చేయగల సామర్థ్యం ఉన్న నటి అయిన ఐశ్వర్య, ప్రస్తుతం కంటెంట్ బేస్డ్ పాత్రలవైపు అడుగులు వేస్తోందని టాక్. ఇటీవలి ఫోటోషూట్ చూస్తే ఆమె కొత్తగా ఒక ట్రెండ్ సెట్ చేయబోతుందనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి స్టైలిష్ ప్రెజెన్స్‌తో పాటు నటనలో తనదైన ముద్ర వేసే ఐశ్వర్య మీనన్, త్వరలోనే తెలుగులో ఒక మిడ్‌రేంజ్ హీరో సరసన నటించే అవకాశం ఉందని సమాచారం.